


కన్ను కానని, ఊహకు అందని ఆకాశంలో ఏముందో తెలుసుకోవాలనే జిజ్ఞాస ఏనాటిదో? లెక్కలేనన్ని వింతలున్న అద్భుతం... ఆకాశం! టెలిస్కోపులు, రాకెట్లు, రోవర్లు అంతరిక్షాన్ని మానవుని కళ్లకు కడుతున్నాయి. రాస్‌కాస్మోస్, నాసా, ఇస్రో అంతరిక్ష యాత్రలతో అనంత విశ్వాన్ని ఆవిష్కరించాయి. అంతరిక్షాన్ని తెలుసుకోవాలన్న మానవుడి ఆలోచన ఈనాటిది కాదు. ఆదిమకాలం నుంచీ ఉన్నదే! అంబరాన్ని అర్థం చేసుకోవాలని ఆదిమానవులు ఎన్ని పరిశోధనలు చేశారో! దిక్కుల్ని కనిపెట్టి, కాలాన్ని గణించిన రాతియుగం నాటి ఖగోళ పరిశోధనలు, ఆవిష్కరణలు తెలుసుకోవాలంటే 'ఆదిమానవుల అంతరిక్ష పరిశోధన కేంద్రం' చూసి రావాల్సిందే! ఆ అద్భుతం ఎక్కడో లేదు. మన తెలంగాణలోనే ఉంది!



... నాగవర్ధన్ రాయల

